

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత, దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న సతీమణి గీత



నాలుగోవార్డు శ్రీరంగం గార్డెన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి జి. లాస్యనందిత, ఎన్నికల ఇన్‌చార్జి గజ్జెల నాగేష్, బీఆర్ఎస్ నాయకులు..

# బీఆర్ఎస్‌తోనే..రాష్ట్రం సుభిక్షం

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత**

మారేడ్‌పల్లి, నవంబర్ 7: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే కారు గుర్తుకు ఓట్లు వేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత ప్రజలను కోరారు. కంటోన్మెంట్ నాలుగో వార్డులోని శ్రీరంగం గార్డెన్, రాజలింగం గార్డెన్, శ్రీనివాస గార్డెన్ తదితర ప్రాంతాల్లో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, స్థానిక బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్, దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న సతీమణి గీతతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత మాట్లాడుతూ....రోజు రోజుకు కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి మద్దతు పెరుగుతుందని, సంక్షేమ పథకాల లబ్ధిదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని మాట ఇస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న, దివంగత మాజీ బోర్డు సభ్యుడు వెంకట్రావ్‌లు కోట్ల రూపాయాల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా బస్తీ, కాలనీల్లో డ్రైనేజీ, తాగునీరు పైప్‌లైన్‌ల ఏర్పాటు, సీసీ , బీటీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీహాల్స్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పనస శ్రీకాంత్, గంగారాం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



నాలుగో వార్డులో ఎన్నికల ప్రచారంలో బ్యాండ్ వాయిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత

ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లి గీతతో కలిసి ప్రచారంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత



బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత, దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న సతీమణి గీతను పూలమాల వేసి శాలువాతో సత్కరిస్తున్న స్థానిక మహిళలు.



**అవ్వా..మన గుర్తు కారు:** వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న అభ్యర్థి జి. లాస్యనందిత



**బిడ్డా..నీదే విజయం:** బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితను ఆశీర్వదిస్తున్న ఓ వృద్ధురాలు



కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న అభ్యర్థి జి. లాస్యనందిత, గజ్జెల నాగేష్





సీతారాంపురం కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేశ్



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, గజ్జెల నాగేష్, పాండుయాదవ్‌లు



రెజిమెంటల్‌బజార్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. లాస్యనందితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాకాగూడలోని పైబస్తీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు కిరణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు



**అక్కా..గెలిపించాలి:** కంటోన్మెంట్ నాలుగో వార్డులో ఓ మహిళను ఓటు అభ్యర్థిస్తున్న లాస్యనందిత



**అవ్వా.. ఐదు వేల పింఛన్:** బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఇంత పింఛన్ వస్తది అంటూ వృద్ధురాలికి వివరిస్తున్న లాస్యనందిత